

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 20 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 16




# అన్నదాత నడ్డి విరుస్తున్న అకాల వర్షాలు

తెగుళ్ల బారిన వరి పొలాలు

గింజ పాలు పోసుకోక ముందే

ఎండిపోతున్న పంట

ఆందోళనలో అన్నదాత

గోవిందరావుపేట, ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్ సూర్య) : అకాల వర్షాలు అన్నదాతలను ఆగం చేస్తున్నాయి. ఈదురు గాలులతో వడగళ్ల వానతో అన్నదాత నడ్డి విరిచిన వరుణుడు ఉన్న కాస్త పంట పొలాలను దక్కించుకుందామంటే అంతు చిక్కని తెగుళ్లు అన్నదాతలను ఆగమాగం చేస్తున్నాయి. కోతకు వచ్చే సమయానికి గింజ పాలు పోసుకోకుండా తాలులాగా మారుతుందని, ఎండిగడ్డిలా మారిపోయి ఎకరాకు 60 శాతానికి పైగా దిగుబడి తగ్గుతుందని మిగతా 2లో..

# ఇసుక లారీలతో అవస్థలు



తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు

గంటల తరబడి రోడ్లపై నిలుస్తున్న వాహనాలు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు వాహన దారులు

మంగపేట, ఏప్రిల్ 19, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలో ఇసుక లారీలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. వందల సంఖ్యలో లారీలు సమీపంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు మండలంలోని పలు ఇసుక క్వారీల నుంచి ప్రధాన రహదారిపై వస్తుండటంతో ఇతర వాహన దారులు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మిగతా 2లో..

## శ్రీ సోమేశ్వర ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు



2 లో

## రజతోత్సవ సభకు భారీగా తరలిరానున్న ప్రజలు

సభా ఏర్పాట్లను సమీక్షించిన బిఆర్ఎస్ నేతలు

2 లో





## ప్రజా సమస్యలు పరిష్కరించడం ప్రజా పాలనకు నిదర్శనం

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

3 లో

## నిర్దేశిత సమయానికి సరస్వతి పుష్కరాల పనులను పూర్తి చేయాలి



అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

2 లో



# శ్రీ సోమేశ్వర ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

పాలకుర్తి ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం హైకోర్టు న్యాయమూర్తి జై అనిల్ కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు, సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు, డివిఆర్ శర్మ,అనిల్ కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఏ.ఐ.సి.సి. కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి విశ్వనాథన్ పెరుమాళ్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ జిల్లా పర్యటనలో భాగంగా హన్మకొండకు వచ్చిన ఏ.ఐ.సి.సి. కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి విశ్వనాథన్ పెరుమాళ్ ను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు , హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ హరిత హోటల్ వద్ద శనివారం ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వరంగల్ ఎం.పి. కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పిసిసి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, రాంప్రసాద్, బంక సరళ బొంత సారంగం తదితరులు పాల్గొన్నారు,

## అన్నదాత నడ్డి విరుస్తున్న

# అకాల వర్షాలు..



మొదటి పేజీ తరువాయి..

అన్నదాతలు వాపోతున్నారు. ఇదే విషయంపై రైతులు మండల వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకొని రాగా శనివారం మండలంలోని చల్వాయి గ్రామంలో పంట పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి కే జితేందర్ రెడ్డి, ఏఈఓ గోపాల్ రెడ్డి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వీరమాచినేని వెంకటేశ్వరరావు, కాసర్ల రాంబాబు మిట్ట కంటి వెంకటరెడ్డిలు, పైడాకుల లింగమూర్తి, కొట్టే రాజి రెడ్డి తమ పంట పొలాల దుస్థితి పై ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన అధికా రులు శాస్త్రవేత్తలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి మార్గం చూపుతామని, అకాల వర్షం వల్లే తెగులు అధికమయ్యే అవకాశం ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఇసుక లారీలతో అవస్థలు



మొదటి పేజీ తరువాయి..

రోడ్డుపై రెండు వరుసల్లో లారీలు వెళ్తుండడంతో జనం ప్ర యాణం చేయాలంటే జంకుతున్నారు. ప్రతీ రోజు ఇసు క లారీల కారణంగా అవస్థలు తప్పడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. శనివారం సుమారు గంట పాటు రాజుపేటలో ఇసుక లారీల కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో అత్యవసర పనికి వెళ్లే వారు, రోజు వారి కూలీలు, బాట సారులు సైతం ఇబ్బందులు పడ్డారు. ఇసుక లారీల నుంచి వచ్చే దుమ్ముతో ద్విచక్ర వాహనా దారులు ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడిందని, అత్యవసరం అయితే తప్ప ద్విచక్ర వాహనంపై వెళ్ళాలి అంటే ఆలోచించే పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇసుక లారీల అతివేగం కారణంగా ప్రతీ రోజు ఎక్కడో ఒక చోట ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో వాహన దారులు భయభ్రాంతులకు గురవుతున్నారు.



# రజతోత్సవ సభకు భారీగా తరలిరానున్న ప్రజలు

## సభా ఏర్పాట్లను సమీక్షించిన పలువురు బిఆర్ఎస్ శ్రేణులు

ఎల్కతుర్తి (భీమదేవరపల్లి), ఏప్రిల్ 19(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈనెల 27న నిర్వహించనున్న బి ఆర్ ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవ భారీ బహిరంగ సభ కు ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయి. గులాబీ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో రానున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కాగా శనివారం సభా ప్రాంగణం, వేదిక ఏర్పాట్లను శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు ఒడితల సతీష్ కుమార్, చల్లా ధర్మారెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 9 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసిఆర్ దే అని ధీమా వ్యక్తం చేశారు. 27న నిర్వహించే గులాబీ జాతరకు భారీ సంఖ్యలో ప్రజలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.



# నిర్దేశిత సమయానికి సరస్వతి పుష్కరాల పనులను పూర్తి చేయాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కాళేశ్వరం ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం లోని కాళేశ్వరం లో మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.మొదటగా విఐపి ఘాట్ వద్ద నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ





పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంపు, మరుగుదొడ్ల నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్దకు చేరుకొని ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుత్ శాఖ చేపట్టిన పనులను పరిశీలించి విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు పనుల్లో వేగం



పెంచాలని ఆదేశించారు. మే 15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున తాత్కాలిక, ,శాశ్వత ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని సూచించారు.ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీ రాజ్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భూ చట్టం తో
# భూ సమస్యలు పరిష్కారం

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,**

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ సూర్య: నూతన భూ చట్టం భూభారతి ద్వారా భూసమస్యలు పరిష్కారమవుతాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం గురించి తెలియజేసేందుకే భూ భారతి చట్టం అవ గాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వడ్డేపల్లికి చెందిన రైతుల సమస్యలను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమ స్యలను పరిష్కరించేందుకు ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత రైతులు, భూ యజమానులు ఇబ్బందులు పడ్డారని, ఆ ఇబ్బందులను తీసేయడానికే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. 26డివిజన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి కి సహకరించాలని కోరారు. డివిజన్లను అభివృద్ధి చేయడానికి తనతో పాటు అధికారులను వెంట తీసుకెళ్తూ అక్కడి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూ భారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. పేదల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజే యవచ్చన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన గోడప్రతులను ఆవిష్కరించారు. రైతులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువాతో సత్కరిం చారు. కాగా హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులకు, భూ యజమానులకు అందజేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, సంబంధిత శాఖ అధికారులతో పాటు హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాల రైతులు, భూయజమానులు, తదితరులు పాల్గొన్నారు.









## ప్రజా సమస్యలు పరిష్కరించడం

# ప్రజా పాలనకు నిదర్శనం

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**

హనుమకొండ, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజా ప్రభుత్వం పాలనకు నిదర్శనమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం మంత్రి కొండా సురేఖ హనుమకొండ రామ్ నగరులో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి కొండా సురేఖకి విన్నవించారు. వారి సాధకబాధకాలను మంత్రి కొండా సురేఖ సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. సులువుగా పరిష్కరిం చాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చునని కొండా సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఎవరు ధైర్యపడవలసిన అవసరం లేదని బడుగు, బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని మంత్రి కొండా సురేఖ భరోసానిచ్చారు.



# భూభారతిపై రైతులకు అవగాహన కల్పించాలి

**భూ భారతి చారిత్రాత్మక చట్టం**

**భూ భారతి ద్వారా భూములకు భరోసా**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్19,మేజర్ న్యూస్(సూర్య):ముందుగా భూ భారతిపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం పైన జరుగుతున్నా అవగాహన సదస్సుల్లో భాగంగా శనివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొన్నారు ముందుగా భూభారతి చట్టం లోని ప్రభుత్వ మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి₹ మాట్లాడుతూభూ సమస్యలను పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు



ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు.ధరణి కంటే అత్యంత ఉత్తమమైన పోర్టల్ భూ భారతి అని పేర్కొన్నారు.దాదాపు 10 లక్ష ల సాధాబైనామ దరఖాస్తులను పరిష్కరించడానికి భూ భారతి ద్వారా మంచి అవకాశం వచ్చిందన్నారు.రాబోయే రోజుల్లో గ్రామ పరిపాలన అధికారి వస్తారని , భూ భారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఏర్పడిందని ఇలా రెవెన్యూ వ్యవస్థ ను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందన్నారు.అవగాహన సదస్సు లో రైతులు తెలియజేసే సలహాలు, సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు.కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందన్నారు. భూ భారతిలో అప్పీల్ వ్యవస్థ ఉందని దీనినిసద్వినియోగం చేసుకోవాలన్నారు.భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి మున్ముందు భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.పహాణి లని ఆన్లైన్ లోనే కాక,అఫ్ లైన్ లో కూడా భద్రపరచడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఎంపీడీఓ విజయశ్రీ, మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,నీల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఇనుగాల వెంజటేశ్వర రెడ్డిజిల్లా నాయకులు బెలిదె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## చిరు ధాన్యాలతో ఆరోగ్య రక్షణ

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్19,మేజర్ న్యూస్(సూర్య): పోషణ పక్షంలో బాగంగ సీడీపీవో ఫ్లోరెన్స్ ఆదేశాల మేరకు స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ ఎం. అరుణ ఆధ్వర్యంలో శని వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిరు ధాన్యాలతో పాటు ఆకుకూరలు,కూరగాయలు, పండ్లు తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురుంచి పిల్లల తల్లులకు ,బాలింతలకు వివరించారు. ముఖ్యంగా గర్భిణీలు ప్రతి రోజు గుడ్డు,పాలు పప్పు ,ఆకుకూరలు విరివిగా తీసుకోవాలని తెలిపారు. జీరో నుంచి 6 సంవత్సరాల పిల్లలకు చిరు ధాన్యాలతో చేసిన రాగి జావా,జొన్న జావా,చపాతీ లాంటివి సమ పాళ్లలో అందించాలని పేర్కొన్నారు.అలాగే ఈసీసీఈ డే ను నెలలో ప్రతి నాల్గవ శనివారం ఫ్రీ స్కూల్ ఆక్టివిటి కి సంబందించిన ఆట,పాటలు, కథలు ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రియాజ్, ఉపాధ్యాయుడు రాజేందర్, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

## జాన్ పాక లో ఎక్సైజ్ దాడులు..

**500 లీటర్ల షుగర్ పానకం ధ్వంసం ...ఇద్దరిపై కేసు నమోదు**



గీసుకొండ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య)గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధి జాన్ పాక శివారులో దాడులు నిర్వహించినట్లు సీఐ పి.తాతాజీ తెలిపారు.ఈ దాడుల్లో గుడుంబా తయారీ కై నిల్వఉంచిన (500) లీటర్ల షుగర్ పానకం ను ధ్వంసం చేసి,(5) లీటర్ల గుడుంబా,(25) కేజీల షుగర్ ను స్వాధీనం చేసుకొని బాదావత్ శ్రీను,బానోత్ సురేష్ ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో ఎస్.ఐ వై.జ్యోతి,సిబ్బంది లక్ష్మణ చారి, రవీందర్,సమ్మయ్య,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ (సూర్య):రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని,ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో





త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మచారీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మే మొదటి వారం నుండి వరి కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, మిషన్ భగీరథ ఈ.ఈ కృష్ణారెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ అధికారిసురేష్,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎస్.ఓ ప్రేం కుమార్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**

**ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు**

**భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్): భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శనివారం ములుగు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో, గోవిందరావుపేట మండలం కేంద్రం లోని రైతు వైదికలో వేర్వేరుగా నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా



రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం




ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులలో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, తహసీల్దార్లు విజయ భాస్కర్, సృజన్ కుమార్, ఎంపిడిఓ లు రామక్రిష్ణ, జవహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పేద సామాన్య ప్రజల కడుపు నింపేందుకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**

**సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**







దుగ్గొండి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ సూర్య: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లు అన్నారు. శనివారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని ముద్దునూరులో సన్న బియ్యం లబ్ధిదారుడు దిద్దే సరోజన చేరాలు కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడి కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు. మీతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలా మంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని పేర్కొన్నారు. సన్న బియ్యం మార్కెట్లో కొనుక్కుని తినేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని, పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి సూచించారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని, పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసిన సన్నబియ్యం భోజనం చాలా బాగుందని, మన ప్రాంతంలో రైతులు పండించిన వరి ధాన్యపు బియ్యాన్ని మనం తినే అవకాశం దక్కడం అదృష్టంగా భావించాలని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా రేషన్ దుకాణాల్లో బియ్యం నిల్వలు లేకుండా ప్రతి కార్డుదారు సన్నబియ్యం తీసుకెళ్తున్నారన్నారు. ఇప్పటి వరకే రేషన్ దుకాణాల్లో 90శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

**సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025**

**పకడ్బందీగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు**



తొర్రూరు డివిజన్ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు శనివారం జిల్లాలోని చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం రైతువేదికలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేశ్, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025, ప్రవేశపెట్టిందని ప్రజల సౌకర్యార్థం అనేక మార్పులు చేర్పులు చిన్నచిన్న పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబంధిత తహశీల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్, కమిషనర్ తదితర స్థాయిల్లో సమయానుకూలంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టంపై ప్రతి ఒక రైతు వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ ఉదాహరణకు గత ధరణి కాలంలో చిన్న సమస్య పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు ఏర్పడేవని కోర్టు వరకు వెళ్లి వారి ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు నడుచుకొనేవారని, ఇప్పుడు నాథన్ చట్టం ద్వారా సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. అంతకుముందు రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్ చట్టం యొక్క వివరాలను రైతులకు, హాజరైన ప్రజలందరికీ చదివి వినిపించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అర్థమయ్యే రీతిలో చెప్పారు.గ్రామంలోని రైతులు కృష్ణారెడ్డి, వెంకన్న, కమలాకర్ తదితరులు చట్టంలోని కొన్ని కొన్ని విషయాల పై వివరాలు కోరగా కలెక్టర్, అదనపు కలెక్టర్ వారి సందేహాలకు సమాధానాలు, పరిష్కార మార్గాల పై వివరించారు.అనంతరం చిన్న గూడూరు మండల కేంద్రం, పర్వతగిరి గ్రామం సోమ్లా తండాలోని సహకార శాఖ ఆధ్వర్యంలో నడిచే దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని టార్పాలిన్స్, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని, మాయిశ్చర్ వచ్చే విధంగా చూసుకుని ఎఫ్.సి.ఐ నామ్స్ ప్రభుత్వ సూచనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతుల వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే సంబంధిత రైతుకు డబ్బులు పడే విధంగా సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి గణేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిని కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



# నాలల పూడికతీత ప్రణాళిక బద్దంగా చేపట్టండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**ఇంజనీరింగ్, అధికారులతో సమీక్ష**



వరంగల్ టౌన్, ఏప్రిల్ 19 ,మేజర్ న్యూస్ సూర్య: మహా నగరం వరద ముంపుకు గురికాకుండానాలల పూడికతీత ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శనివారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్, అధికారులతో వర్షాకాలంలో మహా నగరం వరద ముంపుకు గురికాకుండా నివారణ నిమిత్తం ముందస్తుగా చేపట్టాల్సిన నాలాల పూడికతీతతదితర చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూబల్దియా పరిధిలోని అన్ని డివిజన్లలో ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రధాన నాలాలు పరిశీలించి పూడికతీత కొరకు ప్రతిపాదనలు సమర్పించిన మేరకు, గ్రేటర్ వరంగల్ లోని నగరంలోని వడ్డేపల్లి, భద్రకాళి, నయింనగర్, బొందివాగు, శాఖరాశికుంటా ప్రధాన నాలాలతో పాటు 33 ప్రధాన నాలాలు, యూటీ లు, స్టామ్ వాటర్ డ్రైన్స్ ల పూడికతీత పనుల వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసి వర్షాకాలం ప్రారంభం కాకముందే ఆయా పూడికతీత పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ లు శ్రీనివాసరావు, రవి కుమార్, సంతోబాబు, మాధవి, డీఈ లు రాజ్ కుమార్, రంగారావు, సారంగం, కార్తీక్ రెడ్డి, ముజమ్మిల్, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ద్వారా వీలైనంత త్వరగా

# అధికారులు భూ సమస్యలను పరిష్కరించాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**మడికొండలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కుడా చైర్మన్ ఇనగాల**

**పెంబర్తి, రాంనగర్ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్, కుడా చైర్మన్**







హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఈ చట్టం ద్వారా అధికారులు వీలైనంత త్వరగా భూ సమస్యలను పరిష్కరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని ఆర్ఎన్ఆర్ గార్డెన్ లో భూభారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, కాజీపేట తహసిల్దార్ బావ్ సింగ్, అధికారులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్డీఓ రాథోడ్ రమేష్ వివరించారు. రైతులు, ప్రజలు అడిగిన పలు భూ సమస్యలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిచ్చారుఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం చట్టం తీసుకువస్తామని ఆనాడు ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణి స్థానంలో రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కష్టపడి భూభారతి చట్టాన్ని తెచ్చారని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. మడికొండ వాసులకు డంపింగ్ సమస్య తీరబోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చాడంటే మడమ తిప్పకుండా పనిచేస్తారని పేర్కొన్నారు. రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేశామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ఇచ్చినట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు అహర్నిశలు కష్టపడ్డారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. రైతులకు పైసా ఖర్చు కాకుండా భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు మేరకు పాలకులం కాకుండా సేవకులుగా పనిచేస్తున్నామని అన్నారు. ధనికుల మాదిరిగానే రాష్ట్రంలోని పేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా సమస్యలను పరిష్కరించుకునే అవకాశం లేనందున అధికారులు కూడా ఏమీ చేయలేకపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ల ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. అందరి ఆశీర్వాదాలతో తనను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వీలైనంత త్వరగా రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి విస్తృత అవగాహన కల్పించేందుకు సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి సర్వే అనేది కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సర్వే లేకపోవడం కారణంగా భూ సమస్యలు తలెత్తుతున్నాయని, ఒక ఏరియాలో పొజిషన్ ఉండి పాస్ బుక్ మరో ఏరియాలో చూపించడం ద్వారా సమస్యలు వస్తున్నాయన్నారు. ఉన్న విస్తీర్ణం కంటే తక్కువ భూమి ఉన్నట్లు రావడం వలన ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఇలాంటివన్నీ కూడా భూభారతి చట్టం ద్వారా సవరించుకోవడానికి, వాస్తవ రికార్డులను కలిగి ఉండడానికి దోహద పడుతుందన్నారు. త్వరలో భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి క్షేత్రస్థాయిలో సర్వే చేసి తప్పులను సవరించుకునే రికార్డులో నమోదు చేసుకునే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతం కావడంతో సాదాబైనామా జరగలేదని, భూభారతి ద్వారా రూరల్ ఏరియాలో సాదాబైనామా కోసం ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న వారికి సవరించుకునే అవకాశం ఉందన్నారు. దీంతో అనంతరం రైతు భరోసా, ఇతర ప్రభుత్వ పథకాలు అందే అవకాశం ఉందన్నారు. మ్యూటేషన్ , సక్సేషన్ వంటి వాటిలో కూడా భూభారతి చట్టంలో అంశాలు ఉన్నాయని అన్నారు. భూమి కి సంబంధించిన ఆర్డర్ల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్, ఆ తదుపరి సీసీఎల్ఏకు అప్పీల్ తెలియజేయవచ్చన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే అవగాహన సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, లేదంటే తహసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద విజ్ఞప్తులను అందజేయవచ్చునని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండలంలోని పెంబర్తి, ఐనవోలు మండలంలోని రాంనగర్ గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో బేస్ మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయిన వారికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా కాజీపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే, కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి పిఏసిఎస్ చైర్మన్ ఉదయ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలు సమ భాగం కావాలి

### పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు

### మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి









తొర్రూర్ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య): విద్యతో పాటు క్రీడలు సగభాగం కావాలి అని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి సౌజన్యంతో ఆయన తాత మాధవరెడ్డి జ్ఞాపకార్థంగా, ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ తొర్రూరు, ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ క్రీడలను, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలను, ప్రోత్సహించాలని దాని మూలంగా, మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి, ఎంతో దోహదపడతాయని తెలిపా. గ్రామీణ స్థాయిలో పాఠశాలల్లో కూడా, క్రీడలకు ప్రత్యేక సమయాన్ని ఏర్పాటుచేసి, విద్యార్థులను క్రీడల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. క్రీడలను ప్రోత్సహించడంతో, జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో, విద్యార్థులు రాణించి, కన్న తల్లిదండ్రులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, పాఠశాలకు, మన దేశానికి మంచి పేరు ప్రతిష్టలు, తెచ్చి పెడతాయని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్, నిర్వాహక ఉపాధ్యాయులు, ఉపేందర్ రెడ్డి, జనార్ధన్, తొర్రూరు మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు

**తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం**

**రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే మద్దతు ధరకు విక్రయించుకోవాలి**

**ధాన్యం కొనుగోళ్లలో కోతలు విధిస్తే కఠిన చర్యలు**

**ధాన్యం కొనుగోళ్లు, తేమ శాతం, విక్రయాలు, అకాల వర్షాలపై రైతులకు అవగాహన కల్పించాలి**

**ధాన్యం కొనుగోళ్లపై జిల్లా, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**







రఘునాథ్ పల్లి, ఏప్రిల్, 19 మేజర్ న్యూస్ సూర్య: అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందరాదని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్౼ తెలిపారు. శనివారం, రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి, రైతుల చిరునామా, ఫోన్ నంబరులను సరైన విధంగా నమోదు చేయాలని, అధిక సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అకాల వర్షాల దృష్ట్యా వాతావరణానికి అనుగుణంగా తగిన జాగ్రత్త చర్యలు ముందుగానే చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో ఐకేపీల ద్వారా 114, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 67తో మొత్తంగా 181 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 1,493 రైతుల వద్ద 8091 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. అలాగే 85 మంది రైతుల నుంచి 305 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేశామని, అదే విధంగా 1,408 రైతుల వద్ద 7786 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో మొత్తం 4,200 టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదని, తడిసిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడమే కాకుండా రైతు ఖాతాలో నగదు జమ అయ్యేంత వరకు అధికారులు బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో రా రైస్ మిల్లులు 42, బాయిల్ రైస్ మిల్లులు 18తో మొత్తంగా 60 రైస్ మిల్లులు ఉన్నాయన్నారు. ధాన్యంపై ఎవరూ కూడా కోతలు పెట్టకూడదని, మిల్లుల్లో హమాలీలను అధిక సంఖ్యలో నియమించుకొని ధాన్యం బస్తాలను త్వరగా అన్ లోడింగ్ చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు సూచనలు ఇస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డీపీసీ అధికారులు టీంల వారీగా ఒక మండలంలోని నాలుగు పీపీసీ కేంద్రాలను సందర్శించి, అక్కడి రైతులకు ధాన్యం కొనుగోళ్లు, తేమ శాతం, విక్రయాలు, అకాల వర్షాలపై అవగాహన కల్పించాలన్నారు. కొనుగోళ్లు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సరిగా జరిగే విధంగా, ఎక్కడా కూడా ఎటువంటి సమస్య తలెత్తకుండా జిల్లా, మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, తనిఖీ చేయాలని సూచించారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్౼ ఆదేశానుసారం జిల్లాలోని ఎంపిడిఓలు, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు,జిల్లాలోని అన్ని రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులు సందర్శించి, పర్యవేక్షిస్తున్నారు.ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తదనంతరం రైతులతో మమేకమై మాట్లాడారు. ఏమైనా కోతలు జరిగాయా, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయ్యా అని అడుగగా, రైతులు స్పందిస్తూ.. కొనుగోలు కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగలేదని తెలియజేశారు. కార్యక్రమం లో జిల్లా సివిల్ సప్లై అధికారి సరస్వతి, డి ఏం సివిల్ సప్లైహైతీ రామ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు కు చర్యలు

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం**

**ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి**

**తాళ్లు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు**





హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ సూర్య: ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ౼ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాల ని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, డిఎం సివిల్ సప్లై మహేందర్, డిఆర్డిఓ మేన శీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఎస్సీ ఇరిగేషన్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**ఎపీఎం కడారి కుమారస్వామి**

స్టేషన్ ఘనపూర్ ,ఏప్రిల్19,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో కస్తూరిబాయి సమైక్య సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎపీఎం కడారి కుమార స్వామి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎపీఎం మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక రైతు కష్టపడి ధాన్యాన్ని పండించకపోతే దేశానికి అన్నం దొరకదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మధ్య దళారి వ్యవస్థ లేకుండా చేసి రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కాబట్టి రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ సన్నాలకు 500 లు బోనస్ ఇస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు .అదేవిధంగా తాలు లేకుండా 17 శాతం లోపు ధాన్యం తేమ కలిగి ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు తెలియజేసారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సెంటర్ అధ్యక్షురాలు సాహిన్, సీసీ ఉమ,సభ్యులు మౌనిక, భాగ్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతనచట్టం





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి – చట్టం 25 అవగాహన సదస్సు శనివారం జిల్లాలోని చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం రైతువేదికలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేశ్, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025, ప్రవేశపెట్టిందని ప్రజల సౌకర్యార్థం అనేక మార్పులు చేర్పులు చిన్నచిన్న పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబంధిత తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్, కమిషనర్ తదితర స్థాయిల్లో సమయానుకూలంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.ఈ చట్టంపై ప్రతి ఒక రైతు వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి మాట్లాడుతూ ఉదాహరణకు గత ధరణి కాలంలో చిన్న సమస్య పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు ఏర్పడేవని కోర్టు వరకు వెళ్లి వారి ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు నడుచుకొనేవారని, ఇప్పుడు నాథన్ చట్టం ద్వారా సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. అంతకుముందు రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్ చట్టం యొక్క వివరాలను రైతులకు, హాజరైన ప్రజలందరికీ చదివి వినిపించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అర్థమయ్యే రీతిలో చెప్పారు. గ్రామంలోని రైతులు కృష్ణారెడ్డి, వెంకన్న, కమలాకర్ తదితరులు చట్టంలోని కొన్ని కొన్ని విషయాల పై వివరాలు కోరగా కలెక్టర్, అదనపు కలెక్టర్ వారి సందేహాలకు సమాధానాలు, పరిష్కార మార్గాల పై వివరించారు.

**రైతులు,ప్రతి ఒక్కరూ భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి**

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



### ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

చిన్న గూడూరు మండల కేంద్రం, పర్వతగిరి గ్రామం సోమ్లా తండాలోని సహకార శాఖ ఆధ్వర్యంలో నడిచే దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని టార్పాలిన్స్, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని, మాయిశ్చర్ వచ్చే విధంగా చూసుకుని ఎఫ్.సి.ఐ నామ్స్ ప్రభుత్వ సూచనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతుల వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే సంబంధిత రైతుకు డబ్బులు పడే విధంగా సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి గణేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిని కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.


# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలుకు చర్యలు

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కాలెక్టర్లతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

వరంగల్, ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య: ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్ట పోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా




మానిటర్ చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తాళ్లు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శంకర్ , జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తదితరులు పాల్గొన్నారు.



## విరిగిన చెట్టు.. విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మరమత్తులు నిర్వహించిన విద్యుత్ అధికారులు**

మల్హార్, ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని కొయ్యూరు నాగులమ్మ అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం 33 కేవి లైన్ పై ఓ భారీ వృక్షం కాలిపోయి పడింది. దీంతో రెండు ఇన్సులేటర్లు, క్రసరంలు ధ్వంసం అయి విద్యుత్ లైన్ తెగి తాడిచెర్ల, పెద్దతూండ్ల, మల్లారం సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 10 నుండి మద్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల తదతర గ్రామాల్లో విద్యుత్ సరఫరా లేకపోవడంతో వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గుర్తు తెలియని వ్యక్తులు అడవిలో అగ్గి వేయడం వల్ల ఎండిపోయిన ఇప్ప వృక్షం కాలిపోయి 33 కేవి లైన్ పై పడినట్లుగా విద్యుత్ ఏఈ శేఖర్ తెలిపారు. విద్యుత్ సిబ్బందితో నూతన ఇన్సులేటర్లు, క్రసరలు అమర్చి విద్యుత్ ను తిరిగి పునరుద్ధరించారు.



## సమీప పాఠశాలలతోనే స్కూల్ కాంప్లెక్స్ లను పునర్విభజించాలి..

### టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్..

### ఎంఈఓ కు వినతిపత్రం అందజేత..



కేసముద్రం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ (సూర్య)బీ సమీప పాఠశాలలతోనే స్కూల్ కాంప్లెక్స్ లను శాస్త్రీయంగా పునర్విభవించాలని, పెనుగొండ హైస్కూల్ ను నూతన కాంప్లెక్స్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ టీపీటీఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ శనివారం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. వివిధ స్కూల్ కాంప్లెక్స్ లకు దగ్గరగా ఉన్న పాఠశాలలను ఆయా కాంప్లెక్స్ లలో కలపకుండా దూరంగా ఉన్న కాంప్లెక్స్ లలో కలపడం వలన సమావేశాలకు హాజరయ్యేందుకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే నూతన విద్యా సంవత్సరానికి ముందే స్కూల్ కాంప్లెక్స్ ల పునర్విభజన పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని సురేందర్ ఎంఈఓ కాలేరు యాదగిరి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెలమల భాస్కర్, అప్పల నాగరాజు పాల్గొన్నారు.

## మానసిక రుగ్మతలపైన విద్యార్థులకు అవగాహన!




ఆత్మకూరు , ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలోని కస్తూరిబా బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మానసిక రుగ్మతల పైన ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ప్రహసిత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థుల్లో నెలకొన్న మానసిక రుగ్మతలైన మానసిక ఒత్తిడి, జ్ఞాపకశక్తి మందగించడం, పరీక్షలు, ఆటల్లో ఓటమి భయం, ఒంటరితనం వంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. మానసిక ఒత్తిడి నుండి దూరం కావడానికి విద్యార్థులకు అవగాహన కలిగించారు విద్యార్థులు వ్యసనాలకు అలవాటు పడకూడదు అన్నారు విద్యార్థులు ఎలాంటి మనసిక సమస్యలు ఉన్న వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమస్యలకు పరిష్కారం పొందవచ్చునన్నారు కార్యక్రమంలో ఆత్మకూర్ పిహెచ్ సి డాక్టర్ స్వాతి సూపర్వైజర్ కందగట్ల సంపత్ పాఠశాల ప్రిన్సిపల్ వాసవి ఏఎన్ఎం రూప ఆశా వర్కర్ విజయలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రహ్మ సృష్టించిన వాటిలో అమ్మను మించిన అపురూపం లేదు.



- గంజి శ్రీనివాస్ రెడ్డి, ఇనుగుర్తి.

ఇనుగుర్తి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు గంజి శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి గంజి ఉపేంద్ర జ్ఞాపకార్ధకంగా ప్రతి ఏటా నిర్వహించే మామిడి కాయల పంపిణీ కార్యక్రమంలో భాగంగానే శనివారం గంజి ఉపేంద్ర స్మృతి వనంలో సుమారు 100 మందికి పైగా గ్రామస్తులకు మామిడికాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజి ఉపేంద్ర జ్ఞాపకార్ధకంగా ప్రతి ఏటా గ్రామస్తులకు మామిడికాయలు పంపిణీ చేస్తున్నానని అన్నారు.తల్లి ప్రేమకు దూరమైనందుకు ఎంతో దుఃఖానికి గురై నిరాశ నిస్పృహలో ఉన్నానమని, చిన్నతనం నుండే తమకు ఎంతో చక్కగా క్రమశిక్షణలు నేర్పి సమాజంలో మనం బ్రతకడమే గొప్ప కాదని పదిమంది హితం కోరుకోవాలని వారి తల్లి తమ కుటుంబ సభ్యులకు చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ వచ్చారు.అదేవిధంగా అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.అనంతరం గంజి ఉపేంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ప్లీనరీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ...



ప్లీనరీని జయప్రదం చేయాలని పిలుపు...

కేసముద్రం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 21వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించనున్న ఉద్యమకారుల ప్లీనరీ కి ఉద్యమకారులందరూ హాజరు కావాలని కోరుతూ కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమకారులందరికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ..ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి,రూ.10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని, ఉద్యమకారులందరికీ మండల కేంద్రంలో నివాస స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, నెలకు రూ.25 వేలు పింఛను ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, కొలిపాక వెంకన్న, చిట్యాల వీరన్న, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, మాందాటి ఆంజనేయులు, షేక్ యాకుబ్ అలీ, గుగులోత్ సునీత, నాగరబోయిన చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ పేరుతో ప్రజలపై యుద్ధం చేస్తున్న ప్రభుత్వం




సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు మూర్తి

పాలకుర్తి ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య)ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలపై యుద్ధం చేస్తుందని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు ఎన్ మూర్తి అన్నారు. శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా ఎన్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ ఫాసిస్టు ప్రభుత్వం ఆఖరి యుద్ధం అంటూ.. మావోయిస్టులను ఏరివేస్తామంటూ అమాయక ఆదివాసి ప్రజలను, అణగారిన జనాలను చంపేస్తుందని అన్నారు. 2026 కల్లా అంతం చేస్తామని హోం మంత్రి అమిత్ షా ప్రకటించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఆదివాసీలను చంపడం కోసం కేంద్ర బలగాలను వాడుకోవడం దుర్మార్గమని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయటం అప్రజాస్వామ్యమని అన్నారు. చర్చలు జరిపేందుకు మావోయిస్టు పార్టీ సిద్ధపడిందని, వారితో చర్చలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంలోని అంతర్యాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని ఆయన అన్నారు. బూటకపు ఎన్కౌంటర్లను ఆపివేయాలని, కేంద్ర బలగాలను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రొయ్యల రాజు, అక్కినపల్లి యాదగిరి, మారపల్లి మల్లేష్, అనంతోజు రజిత, ఖజామొహినోద్దీన్, ఇందూరు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల గ్రామ కమిటీ ఎన్నిక



శాయంపేట, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మైలారం గ్రామ ఉద్యమకారుల గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుదిపాల జోగిరెడ్డి, ఉపాధ్యక్షుడు అరికిల్ల వీరయ్య, ప్రధాన కార్యద్రషులు లు గొర్రె కుమారస్వామి, దూదిపాల రాజిరెడ్డి, కోశాధికారి బొంతల నాగరాజు, కార్యవర్గ సభ్యులు దూది పాల రాంరెడ్డి, సోంటెడ్డి శంకర్, బొంతల సాంబయ్య, ఆకారపు ఐలయ్య, బొంతల భిక్షపతి లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెబోయిన సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



చెన్నారావుపేట ఏప్రిల్ 19,మేజర్ న్యూస్ (సూర్య)చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండాలో వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులు నవ్య–హరిప్రసాద్ లను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామెరుప్పల శేఖర్, సీనియర్ నాయకులు సంగెం శంకర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, యువ మోర్చ జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చ అధ్యక్షులు కొనకటి నవీన్ రెడ్డి, సన్నిహితులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న చిలువేరు సమ్మి గౌడ్...



కేసముద్రం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపల్ కేంద్రానికి చెందిన కన్న వేణు,సునీత ల సిల్వర్ జూబ్లీ వివాహ మహోత్సవ వేడుకలు శనివారం నిర్వహించగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై దంపతులకు నూతన పట్టు వస్త్రాలు బహుకరించి, భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల డీలర్ల సంఘం అధ్యక్షులు గొర్రె వెంకన్న గౌడ్,బందారపు రమేష్, అభిషేక్,రాజా,భద్రకాళి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ లోపం లేని సమాజాన్ని నిర్మిద్దాం..





### గర్భిణీలకు శ్రీమంతాలు. చిన్నారులకు అన్నప్రాసనలు చేసిన ఐసిడిఎస్ అధికారులు

నడికుడ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండలం నర్సక్క పల్లి గ్రామ ఫంక్షన్ హాల్ లో ఐసిడిఎస్ సిడిపిఓ స్వాతి ఆధ్వర్యంలో పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి అంగన్వాడీలకు జాతీయ పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి. నడికుడ తహసిల్దార్ నాగరాజు. పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి నడికుడ ఎంపీడీవో విమల. మండల వైద్యాధికారి దివ్య హాజరయ్యారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో ముఖ్యంగా నిర్వహించే. కార్యక్రమాలు మొదటిది ఆరోగ్య లక్ష్మి రెండవది ప్రీస్కూల్ మూడోది లోపోషణతో బాధ పడే పిల్లల పోషణస్థితిని మెరుగుపరిచే విధంగా అంగన్వాడి టీచర్స్ పని చేయాలని సూచించారు. పోషణ పక్షంలో భాగంగా ఏప్రిల్ 8 నుండి 22 వరకు ప్రతి గ్రామంలో పోషణ కార్యక్రమాలు నిర్వహించి పోషణ లోపం లేని సమాజం నిర్మించేలా కృషి చేయాలన్నారు. గర్భిణీలు,బాలింతలు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే ఒక్కపూట భోజనం సద్వినియోగం చేసుకోవాలి, పౌష్టిక ఆహారం తీసుకుంటేనే పుట్టే పిల్లలు ఆరోగ్యవంతంగా పుడతారున్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల కు శ్రీమంతాలు, 6 నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసనలు మరియు అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్నచిన్నారులకు గ్రాడ్యుయేషన్డే మరియు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సఖి అడ్మిన్.హైమావతి,పోషణ అభియాన్ డిస్టిక్ కోఆర్డినేటర్ సుమలత డిహెచ్ఈడబ్ల్యు కోఆర్డినేటర్ కళ్యాణి ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి హేమలత పుణ్యవతి రోజా రాణి మంజుల సునీత రాణి నజీమ పర్వీన్ ఉమాదేవి పోషణ అభియాన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ బిక్షపతి జిల్లా బాలల పరిరక్షణ విభాగం విజయకుమార్ అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ గర్భిణీ స్త్రీలు పిల్లలు మొదలగు వారు పాల్గొన్నారు.

# పౌష్టికరమైన ఆహారంతోమెరుగైన జీవితాన్ని అందించండి





### సూపర్వైజర్ మల్లీశ్వరి పోషణ్ పక్వాడ్ లో పౌష్టికాహారం పై అవగాహన

నెల్లికుదురు ఏప్రిల్ 19 మేజర్ న్యూస్(సూర్య) పౌష్టికరమైన ఆహారంతోపిల్లలకు మెరుగైన జీవితాన్ని అందించండిఅని సూపర్వైజర్ మల్లీశ్వరి అన్నారు. శనివారం మండలంలోనివావిలాల సెకండ్ సెంటర్లో పోషణ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరంసూపర్వైజర్ మల్లీశ్వరి గర్భిణీలను బాలింతలను,కిషోరబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూగర్భం దాల్చిన సమయం నుండిఆకు కూరలు,పండ్లు, కూరగాయలు,పాలు గుడ్లుపౌష్టికరమైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వలని అన్నారు. బిడ్డ పుట్టిన అరగంటలోనే మురుపాలు పట్టాలని,సుమారు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమేతాగించాలని అన్నారు. గర్భం దాల్చిన వారుసంబంధిత సెంటర్లలో పేరు నమోదు చేసుకుని ఐరన్,అయోడిన్,టి టి,టీకాలను వేయించుకొనిసమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. గర్భిణీ నుండి పిల్లలకు రెండేళ్ల వయసు వచ్చే వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కర్ణాకర్,అంగన్వాడి టీచర్లు రాజ్యలక్ష్మి, రాజేశ్వరి,మంజుల,శాంత,రమాదేవి, జ్యోతి,భారతి,హరిణి,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలు లతో కురిసిన వర్షం నేలరాలిన భారీ వృక్షాలు





తరిగొప్పుల ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య)బలమైన ఈదురు గాలులకు భారీ వృక్షాలు నేల కురిసిన సంఘటన తరిగొప్పుల మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో చోటు చేసుకున్నాయి శనివారం సాయంత్రం బలమైన ఈదురు గాలులతోపాటు చిన్న చిన్న వర్షానికి భారీ వృక్షాలు నీలమట్టమయ్యాయి తరిగొప్పుల మండల కేంద్రం నుండి జనగామ కు వెళ్లే ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడడంతో గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి వెంటనే స్పందించి ఎస్ఐ శ్రీదేవికి సమాచారం అందించారు వారు వెంటనే స్పందించి జెసిపి సహాయంతో ప్రధాన రహదారికి అడ్డుగా పడి ఉన్న చెట్లను తో పాటు భారీ వృక్షాలను పోలీసులు మరియు గ్రామపంచాయతీ సిబ్బందితో జెసిపి సహాయంతో పక్కకు తీయడంతో జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగించారు భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడి ఉండడంతో అధికారులు వెంటనే స్పందించి రోడ్డును పునరుద్ధరించడంతో ప్రజలు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ నూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



ఆత్మకూరు ఏప్రిల్ 19 , మేజర్ న్యూస్ (సూర్య ):ఆత్మకూర్ మండలం అగ్రంపాడు , కటాక్షపూర్ మరియు బ్రాహ్మణపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామైక్య సంఘాల ద్వారా ప్రారంభించిన ఆత్మకూర్ తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి అగ్రంపాడు శ్రీ వెంకటేశ్వర గ్రామైక్య సంఘం కటాక్ష పూర్ సాయి శివ గ్రామైక్య సంఘం మరియు బ్రాహ్మణ పల్లి వెన్నెల గ్రామైక్య సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించినారు రైతులుపండించిన ప్రతి ధాన్యపు గింజ నూ గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి , అన్నారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల సమన్వయ కమిటీ సభ్యులు రేవూరి జయపాల్ రెడ్డి, ఎమ్ డి అబ్దుల్ గఫూర్, బోరిగం స్వామి, అగ్రంపాడు జాతర చైర్మన్ రమేష్, ఏఎమ్ సీ మార్కెట్ కమిటీ సభ్యులు ఆడబోయిన రమేష్, పిట్టల రాజేందర్,నవీర్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, ఆగ్రంపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలియా, కామారం గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు, కామారం మాజీ సర్పంచులు జన్ను సుధాకర్, సాంబ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగమూర్తి, మొగిలి, మంత్రి రవి, అలువాల రవి, తాళ్ల కిరణ్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారినే గుర్తించాలి

### మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 19(మేజర్ న్యూస్ సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అర్హులైన వారినే గుర్తించాలని భీమదేవరపల్లి మండల స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం 25 గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విధానంపై వారికి అవగాహన కల్పించారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండలంలో నిర్వహించిన ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 12565 దరఖాస్తులు వచ్చాయన్నారు. మండలానికి 533 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం రూ .5 లక్షలను అందజేస్తుందని, ఎంపిక విధానం పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అర్హులైన పేదలకు ఇల్లు ఇచ్చే విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోను కాకుండా, అర్హులందరికీ ఇండ్లు వచ్చేలా వ్యవహరించాలన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం జరుగుతుందని, మోడల్ హౌస్ ఆధారంగానే ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎవరైనా వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం







### కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజిరెడ్డి..

నడికుడ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నదాతల కు అండగా నిలుస్తూ అన్నదాతలు పండించిన ప్రతి వరి ధాన్యం గింజ కొనుగోలు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందజేస్తుందని అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దు అని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. శనివారం నడికుడ మండలం నర్సక్క పల్లి చర్లపల్లి నార్లాపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో పరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఏపిఎం రమాదేవి హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నర్సక్క పల్లి గ్రామంలో వివేకనంద గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సిసి కుమారస్వామి వివోఏలుయం. స్వరూప, ప్రవళిక, దీప, లావణ్య, పాల్గొన్నారు. చర్లపల్లి గ్రామంలోకనకదుర్గ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వివో ఏలుబైరి స్వప్న, అమ్మ హారిక, కందకట్ల రమ, నందికొండ ధనలక్ష్మి, నీలం సానియా. పాల్గొన్నారు. నార్లపురం గ్రామంలోసోనియా గ్రామీక సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సీసీ రేణుక. వివో ఏలుశనిగరం స్వరూప, శోభ, చంద్రకళ, ఉమామహేశ్వరి, సౌందర్య, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మలహాలు రావు .బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని. కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామాల సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నడికుడలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిర్మాణం పై సమీక్ష సమావేశం..






### ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో దళారులను ఆశ్రయించవద్దు జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్..

నడి కూడ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో నిర్మాణంలో దళారులను ఆశ్రయించవద్దు అని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్ అన్నారు. నడికుడ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిర్మాణ పనులకై 14 గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్ అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్ మండల తహసిల్దార్ నాగరాజు మండల పంచాయతీ అధికారి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడికుడ మండలంలోని 14 గ్రామాలలో 2,892 మంది అర్హత కలిగిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని. మొదటి విడతగా 347 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని మిగతా వారికి విడుదలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరు అధైర్య పడకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు తప్పనిసరిగా వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరులో మరియు నిర్మాణంలో ఎలాంటి దళారులను ఆశ్రయించవద్దు అని రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు చేపట్టిన నాటినుండి విడుదలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 14 గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్ మరియు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్ట్ జిన్నా లచ్చయ్యను పరామర్శించిన నేతలు



మరిపెడ,ఏప్రిల్ 19,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం నవ తెలంగాణ సీనియర్ జర్నలిస్టు జిన్నా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగ ఆయనను అబ్బాయి పాలెం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, శనివారం పరామర్శించారు. లచ్చయ్య ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆయన కోరారు.వారి వెంట ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, గ్రామపంచాయతీ సిబ్బంది అల్వాల యాదగిరి, జినక వెంకన్న, గ్రామస్తులు జినక ఉపేందర్, జినక ప్రమోద్, తదితరులు ఉన్నారు.

**సిపిఐ (ఎం) నేతల పరామర్శ....**

రిపోర్టర్ జిన్న లచ్చయ్యను సిపిఐ(ఎం) మండల పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ లు శనివారం పరామర్శించారు. వారి వెంట గ్రామ సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న తదితరులు ఉన్నారు.

**జెపిఎస్ యూనియన్ కార్యదర్శి రామోజీ పరామర్శ..**

సీనియర్ జర్నలిస్టు జిన్న లచ్చన్న రోడ్డు ప్రమాదానికి గురికాగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను జూనియర్ పంచాయతీ కార్యదర్శి యూనియన్ కార్యదర్శి గుగులోతు రామోజీ మర్యాదపూర్వకంగా కలిసి శనివారం పరామర్శించారు. ఆయన వెంట ఎంపీడీవో ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ మునీర్ పాషా,కారోబార్ యాదగిరి తదితరులు ఉన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన నూనావత్ రమేష్



గూడూరు ఏప్రిల్ 19 మేజర్ న్యూస్( సూర్య): మండల కేంద్రంలోని చంద్రుగూడెం కి చెందిన సంపంగి.జంపయ్య ఆకస్మికంగా మరణించగా మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ శనివారం రోజుఅక్కడికి వెళ్ళి పార్థివ దేహానికి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారానికి ఆర్థిక సాయాన్ని అందించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య ): శనివారం రోజున మండల కేంద్రంలోనిరాసమల్ల యాదగిరి కుమారుడు లోకేష్. వివాహానికి మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంకరోత్ కొమ్మాలు నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమానికి గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్. గూడూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య.మండల నాయకులు తంగళ్ళపల్లి కృష్ణ. యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్. అరకాల కళ్యాణ్. రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ ఎండి గౌస్ నాల్గవ వర్ధంతి




గూడూరు ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య ): శనివారం

గూడూరు మండల కేంద్రంలో ఎం సిపిఐ (యు )పార్టీ జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించిన అమరజీవి కామ్రేడ్ ఎండి గౌస్ , నాలుగో వర్ధంతి సందర్భంగా మండల ఎం సి పీ ఐ (యు) ఆధ్వర్యంలో గౌస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి విప్లవ జోహార్లు అర్పించారుఅనంతరం జరిగిన కార్యక్రమంలో నూకల ఉపేందర్, ఎం సిపిఐ(యు) మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో జన్మించి ఉన్నత చదువులు చదివి చిన్నప్పటినుండే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై సిపిఎం పార్టీలో చేరి అనంతరం కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి నాయకత్వంలో ఏర్పడిన ఎం సిపిఐ పార్టీలో చేరి అంచలంచెలుగా ఎదిగి జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా లాల్ నీల్ జెండాలు ఏకం కావాలని తపించి సమసమాజ స్థాపన కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన వ్యక్తి అని వరంగల్ జిల్లాలో 1984 తర్వాత అనేక నిర్బంధాలు దాడులు కేసులు ఎదుర్కొని పార్టీని నమ్ముకున్న పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటూ అనేక భూ పోరాటాలు మరియు నిరుద్యోగులు కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించి వారి హక్కుల కోసం పోరాటాలు చేశారని ఆయన ఆశయ సాధనకై పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కటకం బుచ్చి రామయ్య బండారి సత్యం పి నవీన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనకై పోరాడుతున్న డాక్టర్ రామకృష్ణ





**-ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ రామకృష్ణకు ఘన సన్మానం!**

**-నిరుపేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్న పేదల డాక్టర్!**

**- దళిత రత్న అవార్డుతో రామకృష్ణ పై మరింత బాధ్యత పెరిగింది**

**-ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్!**

**-ప్రాణం ఉన్నంతవరకు పేదలకు సేవ చేస్తానన్న రామకృష్ణ!**

ఆత్మకూరు , ఏప్రిల్ 19 , మేజర్ న్యూస్ (సూర్య):మహనీయుల బాటలో నిరంతరం పయనిస్తూ సమ సమాజానికై నిరంతరం పాటుపడుతున్న గొప్ప నాయకుడు పేదల డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ కొనియాడారు.దళిత రత్న అవార్డు పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ హన్మకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణను శనివారం మండలంలోని అక్కంపేట,నాగయ్య పల్లె గ్రామాలలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి మహానీయుల జీవిత చరిత్ర పుస్తకాలను బహూకరించారు.ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడంతో దళిత, బహుజన ప్రజల సమస్యలపై పోరాడడంలో,పరిష్కరించడంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పై మరింత బాధ్యత పెరిగిందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తన ప్రాణం ఉన్నంతవరకు ప్రశ్నించే గొంతుకగా నిలుస్తూ పేదలు,దళితులు, బహుజన వర్గాలు,మహిళల సమస్యలపై నిరంతరం పోరాడుతానని,వారి సమస్యలను పరిష్కరించడంలో ముందు వరుసలో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జై భీమ్,జై సంవిధాన్ పరకాల నియోజకవర్గం ఇంచార్జి కూచన రవళి రెడ్డి,దళిత ప్రజా సంఘాల నాయకులు సిలువేరు బిక్షపతి,జినుక అశోక్,మాదాసి రాజు,నన్నే బోయిన మల్లికార్జున్, సిలువేరు రాజు,మాదాసి బిక్షపతి, గిన్నారపు ప్రమీల, గిన్నారపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ్యం మతం కాదు పుణ్య లోకానికి మార్గం




కొత్తగూడ, ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల కేంద్రంలో కార్నర్ స్టోన్ పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు పాస్టర్ పీటర్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ దైవజనులు జిఎస్ డేవిడ్ పాల్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు సర్వమానవాళి పాపము కొరకై మరణించి తిరిగి లేచిన పుణ్యపురుషుడు ఆయన మార్గము సత్యమార్గము పుణ్య లోకానికి మార్గమై ఉన్నది గనుక ఆయన మార్గమును వివరిస్తున్న క్రైస్తవ సమాజం మతం కాదు కానీ పుణ్య లోకానికి మార్గమై ఉన్నదని ప్రతి ఒక్కరు గ్రహించాలని సూచించారు యేసు క్రీస్తు ప్రభువు ఒక కులానికో ఒక మతానికో దేవుడు కాదని సర్వ మానవాళికి ఆయన మార్గమై ఉన్నాడు ఇది తెలియని కొంతమంది ఆయనను ప్రకటిస్తున్న క్రైస్తవ సమాజంపై దాడులు దూషణ మాటలు హేళనగా మాట్లాడడం చేస్తున్నారు ఈ భారతదేశంలో ప్రతి పౌరునికి ప్రతి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు ఆత్మగౌరవం స్వేచ్ఛ భావన చట్టాలు మతస్వేచ్ఛత కల్పించిందని ప్రతి ఒక్కరు మరిచిపోవద్దని స్నేహ భావము కలిగి ప్రతి ఒక్కరు జీవించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గౌరవఅధ్యక్షుడు డి కే న్ ఫాదర్ సిహెచ్ రవిసెక్రెటరీ ఈ అహరోనుట్రెజరర్ ఏ రూబెన్ ముఖ్య సలహాదారులుజి సత్య సీల్ ఏమోషే సీనియర్ దైవజనుడు బి రాంబాబు సంఘ సభ్యులుభక్తులుతదితరులుపాల్గొన్నారు

# జేఈఈ మెయిన్స్ -2025 ఫలితాలలో మోషన్ జూనియర్ కాలేజీ ప్రభంజనం








హసనపర్తి ఏప్రిల్ 19 మేజర్ న్యూస్(సూర్య) దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ - 2025 (సెషన్ -2) లో శనివారం వెలువడిన ఫలితాలలోమోషన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించి జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగరవేసినట్లు మోషన్ విద్యాసంస్థల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ఫలితాలలో గుడి వంశీప్రియ ఏఐఆర్ 1086(250310023493) గుండబోయిన అశ్విత ఏ ఐ ఆర్ 2235 (250311022542),కొండపాక ప్రహర్షిత ఏఐఆర్ 2876 (250310846976) ముడుతనపల్లి సహస్ర ఏ ఐ ఆర్ 3186 (250310032106), భూర్ణ వర్షిని 3395 (250310314803) , జాటోత్ సునీల్ నాయక్ ఏ ఐ ఆర్ 3456 (250310125631) రాపాక కృపాకర్ ఏ ఐ ఆర్ 4876 (250310154191) ర్యాంకు, 22 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించి మోషన్ కీర్తి ప్రతిష్టలు జాతీయస్థాయిలో నిలబెట్టడం జరిగిందని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఈ ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాని అభినందించారు. భవిష్యత్తులో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా విద్యార్థులు తీర్చిదిద్దామని ఆశభావం వ్యక్తం చేశారు.

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



దంతాలపల్లి,ఏప్రిల్ 19 (సూర్య న్యూస్): మండలంలోనివేములపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల బాబు (34) తండ్రి లేట్ మల్లయ్య అను వ్యక్తి తన ఇంటి వద్ద శనివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో అందరూ నిద్రపోతున్న సమయంలో చెట్టుకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని,తన తల్లి ఎనగందుల యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,శవ పంచనామా చేసినట్లు ఎస్సై తెలిపారు

# ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం




## -ముఖ్యఅతిథిగా కడియం కావ్య

వరంగల్ లీగల్: ఏప్రిల్ 19 :మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం అధ్యక్షులు దయాన్ శ్రీనివాసన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన న్యాయవాద సంఘాల ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కోర్టుల్లో వివిధ పదవులలో ఎన్నికైన న్యాయవాదులను వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై సదరు న్యాయవాదులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ 41 సి ఆర్ పి సి విషయంలో పార్లమెంటు దృష్టికి తీసుకు వెళ్తానని, స్థానికంగా న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ లాంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తప్పకుండా అందించేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారని సంఘం బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి లావుడ్య సిద్దు నాయక్, హనుమకొండ న్యాయవాద సంఘం మాజీ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, కొండపాకల కృష్ణ, నాగభూషణం, బండి మొగిలి, భాగ్యమ్మ, ముఖేష్, రమేష్ నాయక్ తదితరులు హాజరయ్యారు.

# అన్యాయాన్ని ఎదిరిస్తే కేసులు పెడతారా



## బిజెపి మండలఅధ్యక్షులు చందురాజు

నెల్లికుదురుఏప్రిల్ 19 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ వాహనాన్ని ప్రైవేటు పనులకు వాడుతుంటే అన్యాయాన్ని ఎదిరించినందుకుమా కార్యకర్తలపై కేసులు పెడతారా అని బిజెపి మండలఅధ్యక్షుడు చందు రాజు నిలదీశారు. శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చందు రాజు మాట్లాడుతూ మండలంలోనిరాజకొత్తపల్లిలో పంచాయతీ సెక్రెటరీ కనుసాన్నల్లో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను ప్రవేటు పనులకు వాడుకుంటున్నారని,అది నిలదీసినందుకే అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు బిజెపి కార్యకర్తలపై కేసులు బనాయిస్తున్నారని, కేసులకు భయపడేది లేదన్నారు.బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొండ సంపత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ట్రాక్టర్లు వ్యక్తిగత పనుల కోసం వాడుకోవడం ఎంతవరకు సమంజసంఅని అన్నారు.

**ఎంపిడిఓ కు పిర్యాదు...**

అధికారుల సహకారంతోనే జిపి ట్రాక్టర్ తో సొంత పనులకు వాడుకుంటున్నారని బాధ్యులైన కార్యదర్శి పై చర్య తీసుకోవాలని కోరుతూ బిజెపి,రాజుల కొత్తపల్లికి చెందిన యువకులు ఎంపిడి ఓ బాలరాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి శీలం వినేష్,సీనియర్ నాయకులు దేగల నవీన్, ముస్తఫా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ చేపట్టి రాజ్యాంగాన్నికాపాడుదాం



## బానోత్ రూప్ సింగ్

కొత్తగూడ ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు అసెంబ్లీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో కర్ణగండి, ముస్మి, బొత్తవానిగూడెం లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బానోత్ రూప్సింగ్ పది ఇంటింటికి పాదయాత్ర చేపట్టి భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు వారు మాట్లాడుతూ.

భారత రాజ్యాంగం లక్షణాలు ప్రపంచంలో లిఖించబడిన ప్రతి రాజ్యాంగానికి సాధారణ మరియు విశిష్ట లక్షణాలు ఉంటాయి.రాజ్యాంగ రచన సమయానికి ఆ దేశంలో నెలకొని ఉన్న రాజకీయ సాంస్కృతిక చారిత్రక పరిస్థితులు ఈ లక్షణాలలో చోటు చేసుకుంటాయి అలాంటి లక్షణాలు భారత రాజ్యాంగంలో కూడా చాలా ఉన్నాయి 1, అతిపెద్ద భారత రాజ్యాంగం. 2, దృడ అదృఢ రాజ్యాంగం. 3, సమాఖ్య ఏక కేంద్ర రాజ్యం.4, పౌరసత్వం 5, ప్రాథమిక హక్కులు 6, ఆదేశిక సూత్రాలు7, ప్రాథమిక విధులు 8, పార్లమెంటరీ తరహా ప్రభుత్వం 9 ఏక కేంద్ర లక్షణాలు కలిగిన సమాఖ్య వ్యవస్థ. గల గొప్ప లక్షణాలు కలిగిన రాజ్యాంగం దీని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి బాధ్యత ఉంది రాజ్యాంగం ఉన్నంతవరకే దేశంలోని ప్రజలు పరిపాలన సురక్షితంగా ఉంటుంది అని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,పార్టీరాష్ట్రనాయకులుచల్లానారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న. మాజీ జెడ్పిటిసికారోజురమేష్.కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్.కాడబోయిన జంపయ్య వైస్ మాజీ ఎంపీపీ కే ఉపేంద్ర చారి కాంగ్రెస్ కొత్తగూడ బ్లాక్ ప్రధాన కార్యదర్శి.గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర

### గోడపత్రికను ఆవిష్కరించిన అధికారులు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 19(మేజర్ న్యూస్ సూర్య):డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని భీమదేవరపల్లి మండల శాఖ అధికారులు పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి మండల కేంద్రంలోని భరతమాత మండల సమాఖ్య భవనంలో జేఏసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర గోడపత్రికను శనివారం ఆవిష్కరించారు. జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 21న మండలంలోని మాణిక్యపూర్ గ్రామంలో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం హాజరుకానున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ యాత్రలో దళిత, యువజన, బహుజన, ప్రజా సంఘాల, రాజకీయ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీత రాణి, డాక్టర్ సుధాకర్, ఎస్ఐ సాయిబాబు, ఏపిఎం దేవానంద్, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర కోఆర్డినేటర్ చెప్యాల ప్రకాష్, కుమారస్వామి, పద్మ, షబానా, వీరన్న, లక్ష్మణ్, రజిత, కార్తీక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్క దాడిలో తీవ్రంగా గాయపడ్డ బాలుడు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 19(మేజర్ న్యూస్ సూర్య):వీధి కుక్క దాడిలో ఓ బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని కొత్తకొండ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన అనంతుల రవీంద్రనాథ్ అనే బాలుడు శనివారం ఉదయం ఇంటిముందు ఆడుకుంటుండగా వీధి కుక్క ఒక్కసారిగా దాడి చేసింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాలున్ని కుటుంబ సభ్యులు ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. బాలుడికి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు మెడికల్ ఆఫీసర్ డా. ప్రదీప్ రెడ్డి తెలిపారు.

## వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి.





### పోయింది అధికారం మాత్రమే. ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే. బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగ జ్యోతి.

కొత్త గూడ ఏప్రిల్ 19 ( మేజర్ న్యూస్ సూర్య) ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్ చార్జ్, మాజీ జెడ్పీచైర్మన్ బడేనాగజ్యోతి పిలుపునిచ్చారు.శనివారం రోజున కొత్తగూడ,మండలంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మన బోయిన వేణు యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి నాగజ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోయింది అధికారం మాత్రమేనని, ప్రజల గుండెల్లో ఇంకా గులాబీ జెండానే ఉన్నదన్నారు. బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓరుగల్లులో ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించడంజరుగుతుందని రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని, ఈ సభకు కొత్త గూడ, గంగారం మండలం నుండి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు భారీగా తరలిరావాలని నాగజ్యోతి కోరారు. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే సభలు నిర్వహించిన సత్తా బిఆర్ఎస్ పార్టీకి ఉన్నదని, కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని వారికి భరోసాగా నిలుస్తామని అన్నారు. అనంతరం రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఓ డి సి ఎం ఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేణు యాదవ్, అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, వీరన్న, ఢిల్లీ మోహన్ రావు, సురేష్ నాయక్, భూపతి తిరుపతి, సాయి కిరణ్ రమేష్ నాయక్, సంతోష రాణి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



### తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్.

కొత్తగూడ ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్ (సూర్య )తెలంగాణ రాష్ట్రంలోని 92,000 మంది గ్రామపంచాయతీ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 చట్టాలను వెంటనే విరమించాలని ఆయన డిమాండ్ చేశారు సమాన పనికి సమాన వేతనం అనే పద్ధతిలో సిబ్బంది వేతనాలను పెంచాలని ఆయన కోరారు. ప్రతినెల ఒకటో తారీకు నాడే వేతనాలు సిబ్బందికి అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లేనియెడల అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నెల 24వ తేది న టియుసిఐ, సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు తదితర సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో జరగబోయే సదస్సుకు గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులను కోరారు. నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కొత్తగూడ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా మిడతపల్లి రవి, ఉపాధ్యక్షులుగా చింత యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా చిరబోయిన కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా ల్యాదల్ల రాకేష్, కోశాధికారిగా కత్తి సాగర్, కార్యవర్గ సభ్యులుగా కవిత చింత సంజీవ, పాష, చిరబోయిన రవి, ఎర్ర రామచందర్ ,మిడితపల్లి మహేష్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ల్యాదల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి తో పాటు ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలి

### - లచ్చయ్యను పరామర్శించిన రఘువీరా రెడ్డి

మరిపెడ,ఏప్రిల్ 19,మేజర్ న్యూస్(సూర్య):ఈనెల తొమ్మిదో తేదీ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్టు జిన్న లచ్చయ్య త్వరగా కోలుకోవాలని మరిపెడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి ఆకాంక్షించారు. శనివారం మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను రఘువీరారెడ్డి పరామర్శించి రూ.2000 ఆర్థిక సహాయం అందజేశారు.వృత్తి తో పాటు ఆరోగ్యం కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.జరిగిన ప్రమాదం గురించి వివరాలు తెలుసుకున్నారు ప్రాణాపాయం లేకుండా బయటపడడం అదృష్టం అన్నారు.వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,ఐజేయు జిల్లా బాధ్యులు అక్తర్ పాషా ఉన్నారు



# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య



కాజీపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలం దర్గా కాజీపేట ప్రాంతంలోని అఫ్జల్ నగర్ కాలనీ లో నివాసముంటున్న ఆమంచ అర్చన (32) భూపాలపల్లి టౌన్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తుండేది. మే 2022లో ఏఆర్ కానిస్టేబుల్ తో వివాహం జరిగింది. వీరిమధ్య మనస్థాపాలు తలెత్తడంతో 2023 అక్టోబర్ లో మ్యూచువల్ అండర్స్టాండింగ్ కింద కోర్టు నుండి విడాకులు తీసుకున్నారు. అప్పటినుండి ఒంటరితనంతో బాధపడుతుండేదని, డ్యూటీ కి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటూ గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతుందని, ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 12 గంటల నుండి ఒంటిగంట వరకు తల్లిదండ్రులతో గడిపి చదువుకుంటానని తన రూమ్ లోకి వెళ్లినట్లు, ఉదయం ఎంతసేపటికైనా తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తలుపు తెరిచి చూడగా చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని కనిపించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న కాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తుండగా ఒక సూసైడ్ నోట్ కనిపించినట్లుగా అందులో నా ఆత్మహత్యకు నేనే కారణము అని వ్రాసి ఉన్నట్లు తెలిపారు.హించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి అరుణ మాట్లాడుతూ ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు ఉన్నాయని సరియైనటువంటి విద్యాబోధన చేసే అధ్యాపకులు కూడా ఉన్నారని ఈ అవకాశాన్ని వివిధ గ్రామాల మండలాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కళాశాలలో ఎంపీసీ ,బైపిసి, సిఇసి, హెచ్ఇసి మరియు ఒకేషనల్ ఈటి ఎలక్ట్రికల్ గ్రూపులు తెలుగు మీడియం ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియంలో బోధన అందుబాటులో ఉందని విద్యార్థిని ,విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ ఉందని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలు రాయించిన తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృశ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించండి మెరుగైన విద్యను పొందాలని అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ అధ్యాపకులు మల్లయ్య ,ఉప్పలయ్య , నర్సయ్య, శివరామకృష్ణ రాజేష్ కుమార్ ,నాగరాజ్ కమల్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

### పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్.



కొత్తగూడ, ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్ (సూర్య)సీఎం సహాయ నిధి ఎంతో మంది నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని, పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి అని కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ అన్నారు.కొత్త గూడ మండలంలోని గుండం గుడి తండ కు చెందిన బోడ అమ్ములు కు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు 21500 రూపాయలు గల చెక్కు ను లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్

# తొర్రూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలి





### - విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉన్నాయి
### - ప్రిన్సిపాల్ డి అరుణ

తొర్రూర్ ఏప్రిల్ 19 (సూర్య న్యూస్)ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందము ఆధ్వర్యంలో సన్నూరు ,ఉకల్ కొండాపురం,మడూర్ అవతాపురం, పెద్ద వంగర వడ్డేకొత్తపల్లి,చిట్యాల బొమ్మకల్లు,గ్రామాలలోనీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని కోరారు గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి అరుణ మాట్లాడుతూ ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు ఉన్నాయని సరియైనటువంటి విద్యాబోధన చేసే అధ్యాపకులు కూడా ఉన్నారని ఈ అవకాశాన్ని వివిధ గ్రామాల మండలాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కళాశాలలో ఎంపీసీ ,బైపిసి, సిఇసి, హెచ్ఇసి మరియు ఒకేషనల్ ఈటి ఎలక్ట్రికల్ గ్రూపులు తెలుగు మీడియం ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియంలో బోధన అందుబాటులో ఉందని విద్యార్థిని ,విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ ఉందని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలు రాయించిన తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృశ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించండి మెరుగైన విద్యను పొందాలని అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ అధ్యాపకులు మల్లయ్య ,ఉప్పలయ్య , నర్సయ్య, శివరామకృష్ణ రాజేష్ కుమార్ ,నాగరాజ్ కమల్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

# మాది పోరుగల్లు..పోరాడి సాధించుకుంటాం

### - మేము పోరాడేది మా హక్కుల కోసమే
### -రాజ్యాంగబద్ధంగా పోరాడుతున్నాం
### - న్యాయం జరిగే వరకు పోరాడుతాం
### -వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు



వరంగల్ టౌన్, ఏప్రిల్ 19 ,మేజర్ న్యూస్ సూర్యమాది తెలంగాణ రాష్ట్రం...అందులో పోరాటాలకు గడ్డ అయినా ఓరుగల్లు ముద్దుబిడ్డలం.. పోరాడుతాం.. మా హక్కుల కోసం.. రాజ్యాంగబద్ధంగా పోరాడుతాం.. న్యాయంగా పోరాడుతాం.. అనుకున్నది సాధిస్తాం.. జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు సాధించి తీరుతామని వరంగల్ తూర్పు జర్నలిస్టులు ధీమా వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ సాధనకై దేశాయిపేట లక్ష్మీ మెగా టౌన్షిప్ లోని గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు నిర్వహించిన నిరాహార దీక్ష శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేవరకు తాము కూడా పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు.

# భీమదేవరపల్లిలో గాలివాన బీభత్సం



తడిసిన ధాన్యం.. రైతుల ఆందోళన

భీమదేవరపల్లి, ఏప్రిల్ 19(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గాలి వాన బీభత్సానికి వరి ధాన్యం తడిసిపోయింది. మండలంలోని ముల్కనూర్, గట్లనర్సింగాపూర్, బొల్లోనిపల్లి, రాంనగర్ తదితర గ్రామాల్లో శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. అకాల వర్షంతో వరి ధాన్యాన్ని ఆరబోసిన రైతులు ఆందోళన చెందారు. గాలివాన బీభత్సంతో రైతులకు తీవ్ర నష్టం సంభవించింది. వ్యవసాయ బావుల వద్ద, కల్లాలపై ఉన్న పంటలను టార్పాలిన్ కవర్లతో కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమించారు.



షార్ట్ సర్క్యూట్.. కాలి బూడిదైన ధాన్యం

భీమదేవరపల్లి మండలం ముత్తారంలో వద్దేపల్లి వెంకటస్వామి అనే రైతు వ్యవసాయ బావి వద్ద షార్ట్ సర్క్యూట్ తో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈదురు గాలుల బీభత్సంతో షార్ట్ సర్క్యూట్ సంభవించి ప్రమాదం చోటు చేసుకుందని బాధిత రైతు వాపోయాడు. ఈ ప్రమాదంలో 20 మామిడి చెట్లు, ఆరబోసిన వరి ధాన్యం, బోరు పైపులు, బోరు వైరు అగ్నికి ఆహుతయ్యాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కాలి బూడిద కావడంతో రూ. లక్షల్లో నష్టం వాటిల్లిందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు.

### ట్రై సిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న తండల విజయ్ కుమార్

కాజీపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలం క్రిస్టియన్ సోదరులు కలిసి కాజీపేట చౌరస్తా నుండి హనుమకొండ లోని సిబిసి చర్చ్ వరకు ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీవన్ కార్యక్రమంలో 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పోరేటర్ సందెల విజయ్ కుమార్ అతిథులుగా పాల్గొన్నారు. కాజీపేట చౌరస్తా నుండి సి బి సి చర్చ్ వరకు ట్రై సిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించి పాదయాత్ర ద్వారా సి బి సి చర్చికి చేరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇమ్మానియేల్ ప్రేయర్ గర్ల్స్ ఫుల్ చర్చ్ పాస్టర్ శ్రావణ్ కుమార్ పులి అనిల్ డాక్టర్ పెరుమాళ్ళ రామకృష్ణ సంఘస్తులు పాల్గొన్నారు.



సూర్య



## రజతోత్సవ సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కదలి రావాలి-మాలోతూ రమేష్ నాయక్



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్) ఏప్రిల్19,మేజర్ (న్యూస్):జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట క్లస్టర్ నాలుగు గ్రామాలలో మండల పార్టీ ఇన్చార్జి మాలోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జి జనగాం యాదగరి,మాజీ మార్కెట్ డైరెక్టర్స్ బత్తుల రాజన్ బాబు, రంగు హరీష్,మహాసభ చిల్పూర్ మండల ఇన్చార్జిగా చేర్యాల నుంచి విచ్చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్తాల బాల నర్సయ్య నాలుగు మండలాల యూత్ ఇంచార్జ్ శివ, అంజయ్య, కొమురవెల్లి దేవస్థాన మాజీ డైరెక్టర్ కొంగరి గిరిధర్, చేర్యాల సర్పంచ్ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు ఎల్లన్నలు క్లస్టర్ కింద ఉన్న శ్రీపతి పల్లి, కొండాపూర్, లింగంపల్లి, చిల్పూర్, చిన్నపెండ్యాల, గ్రామాలలో పర్యటించి వాహనాల వివరాలు తెలుసుకుని పలు సూచనలు సలహాలు చేశారు. ప్రతి గ్రామం నుంచి ఎంతమంది మహా సభకు వస్తున్నారు టార్గెట్ ప్రకారంగా సౌకర్యాలు ఏంటిది వాటిపైన చర్చించడం జరిగింది . ఇందులో భాగంగా నాలుగు గ్రామాల క్లస్టర్ ఇన్చార్జిలు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు ,గ్రామ అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు.



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్19,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని 5 వ అంగన్వాడీ కేంద్రంలో లో పోషణ పక్షంలో భాగంగా ఈసీసీఈ డే పురస్కరించుకుని ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్ అదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ బి. సరోజ ఆధ్వర్యంలో శనివారంచిరుధాన్యాలతో పోషకాహార వంటల ప్రదర్శన జరిగింది. టీచర్ సరోజ పోషకాహారం తీసుకోవడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై గర్భిణీలు,3 సంవత్సరాలలోపు ఉన్న పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చిరు ధాన్యాలు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పిల్లల తల్లులకు బాలింతలకు వివరించారు.

# రబీ ధాన్యంపై రైస్ మిల్లర్స్ సమస్యలు పరిష్కరించాలి

### -మంత్రి పొంగులేటికీ వినతిపత్రం అందజేసిన బాదం ప్రవీణ్...

వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య:రబీ సీజన్ లో వచ్చే సన్న ధాన్యం బాయిల్డ్ రైస్ మాత్రమే అవుతుందని,రా రైస్ కాదని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు.ఈమేరకు శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సుకు హాజరై వెళ్తున్న సమయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కలిసి వారి సమస్యలు వివరించి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ వేసంగి(రబీ)సీజన్ లో వచ్చే సన్నధాన్యం కు ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటున్న గొప్ప ప్రభుత్వమని,ఈ సీజన్ లో వచ్చే సన్నధాన్యం దొడ్డుధాన్యం ఏదైనా బాయిల్డ్ బియ్యంగా మాత్రమే అవుతాయని, ఏదేని ధాన్యం కొంత రా రైస్ అయినా అవి తినడానికి అన్నం సరిగా కాదని అన్నారు.ప్రభుత్వ ఉద్దేశ్యం పేద ప్రజలకు సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పం గొప్పది అని అన్నారు.రబీలో సేకరించిన ధాన్యం అన్నం కాక అటు ప్రభుత్వం ఇటు మిల్లర్లు బదనాంఅవుతారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాబినెట్ మీటింగ్ లో చర్చించి ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటామని



సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తోపాటు గౌరవ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి,రైస్ మిల్లర్లు అనిల్,ఆర్గనైజింగ్ సెక్రటరీ హరినాథ్ పాల్గొన్నారు.

# పేదవాడి భూ సమస్యలు పరిష్కరించేలా తీసుకొచ్చిన చట్టమే భూభారతి

### -వెంకటాపూర్ మండల తహశీల్దార్ గిరిబాబు...

వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య :పేదవాడి భూ సమస్యలు పరిష్కరించేలా తీసుకొచ్చిన చట్టమే భూభారతి అని వెంకటాపూర్ మండల తహశీల్దార్ గిరిబాబు తెలిపారు.ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం భూభారతి రెవెన్యూ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ గిరిబాబు మాట్లాడుతూ. మోకాపై ఉండి దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో భూ భారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాట్లను పొందుపరచడం జరిగిందని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా భూసమస్యలను సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈచట్టంపై ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు.భూమి సర్వే నెంబర్,సరిహద్దులు,పూర్తి వివరాలు ఏర్పాటుచేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు.ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా తహసిల్దార్, ఆర్డీఓ,జిల్లా కలెక్టర్ లకు అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు.భూ భారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరు కూడా మధ్యవర్తులు దళారులతో మోసపోవద్దని సూచించారు.ఈ సందర్భంగా రామానుజాపూర్ గ్రామంలో 429 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్లు,చైన్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం





పర్వతగిరి ( ఏప్రిల్ 19) సూర్య న్యూస్ పర్వతగిరి మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ నందు నవచైతన్య గ్రామైక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఏడాదిన్నర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ మహిళలకు పెద్ద పీట వేస్తూ ముందుకు వెళ్తున్న గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారు....రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు పండించిన ప్రతీ గింజనూ కొంటామని తెలిపారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కాల్ చేసి నా దృష్టికి తీసుకురావాలన్నారు....ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి,మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్, మాజీ ఎంపీటీసీ బోట్ల మహేంద్ర మండల, గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



పర్వతగిరి (ఏప్రిల్ 19) సూర్య న్యూస్పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజం చేస్తుందన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పర్వతగిరి మండలం కేంద్రం లోని ఎస్సీ కాలనీ నందు ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గుపోసి,భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.సొంతింటి కల సహకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు..బడుగు వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు అని, వీటి పట్టాల పేరు మహిళల పేరు మీదనే ఉంటాయని అన్నారు.పనులు జరుగుతున్న క్రమంలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని త్వరగా పనులు పూర్తిచేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజురుచేస్తామని ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్, మాజీ ఎంపీటీసీ బోట్ల మహేంద్ర మండల, గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు....